01ATP28_01ATP28.qxd 28-03-2023 PM 11:16 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 29 మార్చి 2023 పేజీలు : 04


# టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి రక్షణ చట్టం తెస్తాం

## - టిడిపి యువనేత నారా లోకేష్ వెల్లడి - యాదవ ప్రతినిధులతో నారా లోకేష్ భేటి




పాదయాత్రలో నారా లోకేష్‌తో కలిసి టిడిపి నేతలు



నారాలోకేష్‌ని సన్మానిస్తున్న యాదవులు, చిత్రంలో టిడిపి నేతలు బికె.పార్థసారధి, గుండుమల తిప్పేస్వామి



లోకేష్‌ను కలిసిన న్యాయవాదులు



కియా అనుబంధ పరిశ్రమ వద్ద నారా లోకేష్ సెల్ఫీ

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో**

పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం నల్గొండ్రాయనిపల్లిలో యాదవ సామాజికవర్గం ప్రతి నిధులతో మంగళవారం సాయంత్రం ముఖాముఖి సమావేశంలో టిడిపి యువనేత నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ.. యాదవులకు జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది అని ఆరోపించారు. ముఖ్యమైన పదవులు అన్ని ఒకే సామాజిక వర్గానికి ఇచ్చుకున్నారు. యాదవ సామాజిక వర్గానికి ఆర్థికంగానూ, రాజకీయంగానూ న్యాయం చేసింది టిడిపి. టిడిపి హయాంలో కేవలం యాదవుల కోసం రూ.250 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆర్థిక శాఖ, టిడిపి చైర్మన్, తుడా చైర్మన్, ఏపి ఐఐసి చైర్మన్ పదవులు యాదవులకు ఇచ్చింది టిడిపి. ఇప్పుడు ఆ పదవుల్లో ఎవరు ఉన్నారో యావ సోదరులు ఒక్కసారి ఆలోచించాలి. బిసిలపై వైసీపీ అక్రమ కేసులు పెట్టి వేదిస్తుంది. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిరక్షణ చట్టం తీసుకొస్తాం అన్నారు. టీడీపీ హయాంలో 80 శాతం విసి పదవులు బిసిలకు ఇచ్చారు. జగన్‌పాలనలో జరిగింది సామాజిక అన్యాయం మాత్రమే. యాదవ కార్పోరేషన్‌ని జగన్ నిర్వీర్యం చేశారు. ఒక్క గొర్రె కొనడానికి రుణం ఇవ్వలేదు. పాడి పరిశ్రమ నాశనం చేశాడు జగన్. గోపాల మిత్ర వ్యవస్థను జగన్ చంపేశారు. టిడిపి హయాంలో గొర్రెలు కొనడానికి రుణాలు ఇచ్చాం. ఇన్సూరెన్స్ కల్పించాం. పాడి పరిశ్రమకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం ఇచ్చింది టిడిపి ప్రభుత్వం అన్నారు.






# మీ కోసం ఆలోచన చేసే సీఎం జగన్‌కు.. మీరే శ్రీరామ రక్ష

## - మహిళా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌పాలన - అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత , మహిళలతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మార్చి 28 ప్రభాతవార్త**

మీ కోసం.. మీ సంక్షేమం కోసం.. నిరంతరం ఆలోచన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మీరే శ్రీరామ రక్షగా నిలవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. నగరంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం వైఎష్ఆర్ ఆసరా వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్న సంకల్పంతో అనేక సంక్షేమ పథకాల్లో మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారన్నారు. పేదరికం నుంచి బయట పడాలంటే మహిళలు చైతన్య వంతులు కావాలని, సమాజ అభివృద్ధి మహిళలతోనే సాధ్యమవుతుందని దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భావించి తొలిసారిగా మహిళా సంఘాలకు పావలా వడ్డీ పథకాన్ని అ ందించారన్నారు. తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ.. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే రుణాలను అందిస్తున్నారని గుర్తు చేశారు. గతంలో చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చేందుకు డ్వాక్రారుణాలను మాఫీ చేస్తానని, హామీ ఇచ్చారని ఆ హామీలన్ని డ్వాక్రా సంఘాల మహిళలు రుణాలు చెల్లించలేదన్నారు. అయితే అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు డ్వాక్రా రుణాలను మాఫీ చేయకపోవడంతో బ్యాంకులలో అప్పులు కూడా పుట్టని పరిస్థితి మహిళా సంఘాలకు ఏర్పడిందన్నారు. ప్రతిపక్ష నేత హోదాలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో అనేక చోట్ల మహిళా సంఘాల సభ్యులు తమ పరిస్థితిని జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా అ ధికారంలోకి రాగానే దశల వారీగా డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని భరోసా కల్పించారన్నారు. మీకు ఇచ్చిన హామీ మేరకు వైఎస్ఆర్ ఆసరా ద్వారా ఇప్పటికే మూడు విడతల్లో మీకు పథకం ద్వారా అనంతపురం జిల్లాలో రూ.236 కోట్లు 3వ విడతలతో అందిస్తున్నారని, మూడు విడతల్లో కలిపి అనంతపురం జిల్లాలో రూ.710 కోట్లు అందించారని, ఇందులో 3 విడతలకు అర్బన్ నియోజకవర్గంలోనే రూ.75 కోట్లు మహిళా సంఘాలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు.

సంక్షేమంతోపాటు అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని, వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అర్బన్ నియోజకవర్గంలో రూ.800 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు మహిళా సంఘాలకు మేలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని ఆయన కోరారు. అనంతరం మెగా చెక్కును అందించడంతోపాటు మహిళా సంఘాలతో కలిసి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, ఇన్‌చార్జ్ కమిషనర్ రమణారెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, సైఫుల్లాబేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డితోపాటు పలువురు కార్పోరేటర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం మంత్రి ఉషాశ్రీచరణ్

## - చంద్రబాబు హయాంలో మహిళా సంఘాలు నిర్వీర్యం చేశారు - చెప్పినమాట ప్రకారం మహిళలకు సున్నావడ్డీ




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి, మెగాచెక్కును అందిస్తున్నదృశ్యం

**బ్రహ్మసముద్రం మార్చి 28 ప్రభాతవార్త,**

మహిళా సంఘాల అర్థికాభివృద్ధి జగనన్నతోనే సాధ్యంఅని శ్రీశిశుసంక్షేమశాక మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ అవరణంలో వైయస్అర్ అసరా సున్నావడ్డి కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హాజ రైన మంత్రి మాట్లాడుతూ ప్రతి అక్కచెల్లెమ్మలను తన తోబుట్టువుగా భావించి చెప్పిన సమయానికి సున్నావడ్డి అందిస్తున్నారని అన్నారు 3వ విడత సున్నావడ్డి కార్యక్రమంద్వారా 38 గ్రామసంఘా లకు 1063 మందికి గాను నాలుగు కోట్ల 53 లక్షలు అందించారని అన్నారు చంద్రబాబు నాయుడు హయంలో మహిళా సంఘాలకు సున్నావడ్డి డబ్బులు ఇవ్వకుండా సఘాలను నిర్వీర్యం చేశారని అన్నారు.సంతలో పశువుమాదిరిగా ఎంయల్ఏలను నాలుగురిని కొని ఒక్క యంయల్ సి గెలిచినందుకే సంభరాలు జరుపుకొన్నారని అన్నారు.అనంతరం మహిళలతో కలిసి సీయం జగన్ ఫోటోకు పాలాభిశేకం చేశారు అనంతరం మహిళా సంఘాల సభ్యాలకు మెఘా చెక్కును అందజేశారు,ఈ కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి, జడ్పిటీసి ప్రభావతి,జిల్లా ఏడిసీసి డైరెక్టర్ రామాంజినేయులు,కన్వినర్ బసవరాజు, పాలబండ్ల చంద్రశేకర్, సర్పంచ్ పూజ,తహశీల్దార్ బాలకిషన్,ఎంపిడీఓ వెంకట్‌నాయుడు, ఎంఈఓ ఓబుళపతి,మండల వైసీపి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో మహిళాభివృద్ధికి పెద్దపీట

## - వైఎస్ఆర్ ఆసరా మెగా చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి




ఆసరా చెక్కు అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి , హాజరైన సంఘాల సభ్యులు

**పెద్దపప్పూరు, మార్చి 28 ప్రభాతవార్త**

వైసిపి ప్రభుత్వం మహిళాభివృద్ధికి పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం వైఎస్ఆర్ ఆసరా చెక్కు పంపిణీ కార్య క్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం మహిళల పక్షపాతి అన్నారు. అమ్మఒడి, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆసరా ఇలా అనేక కార్యక్రమాలు నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అప్పులు చేసి పథకాలు అమలు చేస్తున్నారని చంద్రబాబు నాయుడు ఆరోపిస్తున్నాడని ఆయన ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాలు ఏ ఒక్కటి అందవన్నారు. సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైసిపి అధికారంలో వుండాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో మహిళలకే కాకుండా రైతులకు పేదలకు అందరికి అందుబాటులోకి గ్రామాల్లో కూతవేటు దూరంలో రైతు భరోసా కేంద్రాలు హెల్త్ క్లీనిక్కులు సచివాలయం భవనాలు అందుబాటులోకి తెచ్చామన్నారు. గతంలో పెద్దపప్పూరు మండలంలో చాగల్లు, ముచ్చుకోట, పెండేకల్లు రిజర్వాయర్లకు నీరు ఇచ్చేవారు లేక రిజర్వాయర్లు వెలవెలబోయాయన్నారు. తాను ఎమ్మెల్యేగా అధికారంలోకి వచ్చిన తరువాత రిజర్వాయర్లను నీటితో నింపి పంటలకు నీళ్లు ఇచ్చిన ఘనత మాకే చెందుతుందన్నారు. రిజర్వాయర్లను మేమే నిర్మించామని జె.సి సోదరులు చెప్పుకుంటున్నారని నీరు లేకుండా ఉత్త రిజర్వాయర్లు నిర్మిస్తే రైతులకు ఎలా ఉపయోగమో చెప్పాలన్నారు. 30 ఏళ్లు అధికారంలో వుండి కనీసం రైతులు నీటిని ఇప్పించలేదని జె.సి సోదరులపై విమర్శలు గుప్పించారు. అనంతరం వైఎస్ఆర్ ఆసరా మెగా చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందచేశారు. మండలంలో దాదాపు 474 మహిళా సంఘాలకు గాను దాదాపు 3 కోట్ల 29 లక్షల రూపాయల చెక్కను అందచేశారు. పలు మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాళ్లను ఎమ్మెల్యే పరిశీలించి అభినందించారు. మహిత ఫుడ్స్ ఆధ్వర్యంలో చేపట్టిన రాగిలడ్డు, నువ్వుల లడ్డు, పలు తినుబండారాల స్టాళ్లు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధి హామి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వేమనాథరెడ్డి, ఎంపిపి రామ్మూర్తిరెడ్డి, వైఎస్ ఎంపిపి రామిరెడ్డి, జెడ్పిటిసి రమాదేవి, జిల్లా పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి రవిప్రసాద్‌రెడ్డి, ఎంపిటిసిలు జూటూరు అనిల్‌కుమార్‌రెడ్డి కళావతి, సింగిల్‌విండో అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపిడిఓ రామకృష్ణ, ఏసి రాజ్యలక్ష్మి, ఏపిఎం రవిచంద్ర, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# యువగళం పాదయాత్ర స్వాగత ఏర్పాట్లలో రాప్తాడు పసుపు సైన్యం

## - ఏర్పాట్లను పర్యవేక్షించిన మాజీ మంత్రి పరిటాల సునీత




నాయకులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత , ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో**

నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు స్వాగతం పలికేందుకు రాప్తాడు నియోజకవర్గంలో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మాజీ మంత్రి పరిటాల సునీత ఇతర ముఖ్య నాయకులు ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న యువగళం పాదయాత్ర గురువారం సాయంత్రానికి రాప్తాడు నియోజకవర్గంలోకి చెన్నేకొత్తపల్లి మండలానికి చేరుకోనుంది. అదే రోజు భారీగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 31న శుక్రవారం కోన క్రాస్ నుంచి బయల్దేరి చెన్నేకొత్తపల్లి బిసి కాలనీ, ఎర్రంపల్లి, నాగసముద్రం క్రాస్, నాగసముద్రం, బసినేపల్లి క్రాస్, ఉప్పరవాండ్ల కొట్టాల క్రాస్, ప్యాదిండి వరకు యాత్ర సాగనుంది. ఈ మార్గంలో లోకేష్ పర్యటించే ప్రాంతాలను మాజీ మంత్రి పరిటాల సునీత మంగళవారం సందర్శించారు. లోకేష్ బస చేసిన క్యాంపు నుంచి మార్గం మధ్యలో ఎక్కడెక్కడ ఏయే కార్యక్రమాలు నిర్వహించాలి.. ఎవరెవర్ని లోకేష్ కలవనున్నారు. అక్కడ భోజనం, తాగునీటివసతి తదితర వాటిపై ఆమె సమీక్షించారు. పాదయాత్రలో ఎక్కడా చిన్న లోపం లేకుండా చూసుకోవాలని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. పాదయాత్రకు భారీగా జనం తరలివచ్చే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లుఉండాలన్నారు. లోకేష్ పాదయాత్రతో ఇప్పటికే జిల్లా శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోందని సునీత అన్నారు. రాప్తాడులో ఈ కార్యక్రమం కనివిని ఎ రుగని రీతిలో జరుగుతుందన్నారు. రాప్తాడు నియోజకవర్గం యువగళంలో ఒక హైలెట్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

02ATP27_02ATP27.qxd 28-03-2023 PM 11:05 Page 1



## మోటార్లు, స్టార్టర్లు అందజేత


మోటార్లు, స్టార్టర్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

బెలుగుప్ప, మార్చి 28 ప్రభాతవార్త : మండల పరిధిలో అంకంపల్లి, ఎరగుడి, జీడిపల్లి, రామసాగ్రం గ్రామాలలో జలకళ బోర్లు వేసిన రైతులకు మోటార్లు, స్టార్టర్లు ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి వచ్చిన రైతులకు మోటార్లు, స్టార్టర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ. వైఎస్ఆర్‌సిపి రైతుల పక్షపాతి పార్టీ అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాలు సంవృద్దిగా వస్తున్నాయని, రైతులు లబ్దిపొందుతున్నారని, ఆనాడు వైఎస్ఆర్ ఒక అడుగు ముందుకు వేస్తే మన ముఖ్యమంత్రి రెండు అడుగులు వేస్తున్నారన్నారు. మరల ఏప్రిల్‌లో కూడా జలకళ బోర్లను వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకంపల్లి సర్పంచు రుద్రానంద, ఎంపిటిసి శ్రీనివాసులురెడ్డి, జడ్పిటిసి త్రిలోక్‌నాథ్‌రెడ్డి, నరగన్న, ఎరిస్వామి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేంజ్‌ఫర్ సోసైటీ టీం ఆధ్వర్యంలో పదవతరగతి విధ్యార్థులకు కిట్‌లు పంపిణీ


పదవతరగతి విధ్యార్థులకు కిట్ అందిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మార్చి 28 ప్రభాతవార్త, : మండలంలోని వేపులపర్తి జిల్లాపరిషత్ పాఠశాలలో చేంజ్‌ఫర్ సోసైటీ టీం అధ్వర్యంలో పదవతరగతి విధ్యార్థులకు కిట్‌లు పంపిణీ చేశారు టీ సభ్యుడు చన్నమల్ల మాట్లాడుతూ పదవతరగతి విధ్యార్థులకు ప్యాడ్,పెన్నులు,స్కేల్ తదితర మెటీరియల్ చేంజ్‌ఫర్ సొసైటీ టీం అధ్వర్యంలో ప్రతి సంవత్సరం అందించడం జరుగుతుందని అన్నారు ప్రతి విధ్యార్థులు ఉన్నతచదువులకు ఎదగాలంటే పదవతరగతి పునాదిఅని అన్నారు.ప్రతి సంవత్సరం 500 మార్కులు తెచ్చుకొన్న విధ్యార్థులకు బహుమతులు అందించడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు పద్మనాభం,ప్రభాకర్‌రెడ్డి, చేంజ్‌ఫర్ సొసైటీ టీం చన్నమల్ల,కేపిదొడ్డి మంజునాథ,యస్ఈయస్ ఇంచార్జ్ రమేష్ పాల్గోన్నారు.

## బిసి హాస్టల్‌లో సరస్వతి పూజ


సరస్వతి పూజ నిర్వహిస్తున్న విద్యార్థులు

బొమ్మనహాళ్, మార్చి 28 ప్రభాత వార్త : మండల కేంద్రంలోని బిసి హాస్టల్‌లో మంగళవారం 10వ తరగతి విద్యార్థులు వార్డెన్ కుళ్లాయి స్వామి ఆధ్వర్యంలో సరస్వతి పూజ నిర్వహించారు. సరస్వతి దేవి చిత్రపటానికి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థులు కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి హాస్టల్ వార్డెన్ కుళ్లాయస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలలో భాగా రాసి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, విద్యార్థులు పాల్గొని సరస్వతి దేవికి పాత్రులయ్యారు. పూజా కార్యక్రమానికి హాజరైన వారందరికీ ఉచిత ప్రసాదం బిసి హాస్టల్ తరుపున ఏర్పాటుచేసినట్లు విద్యార్థులు తెలిపారు.

## ఘనంగా మారెమ్మదేవికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక పూజలు అందుకుంటున్న అమ్మవారు

బొమ్మనహాళ్, మార్చి 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని బండూరు గ్రామంలో వెలిసిన మారెమ్మ దేవతకు చైత్రమాసం మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ పెద్ద హనుమంతరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంగళవారం ఉదయం 7 గంటలకు వేదావతి నది నుంచి పవిత్ర గంగను మేళతాళాలతో బాజా భజంత్రీలతో ఊరేగంపుఏగా తీసుకొచ్చి అమ్మవారికి పన్నీటి స్నానాలు ఆచరించి పసుపు, కుంకుమ అర్చనలు నిర్వహించి పట్టు వస్త్రాలను ధరింప చేసి వడి బియ్యం కట్టి వేద మంత్రాలతో పూజలు నిర్వహించామన్నారు. గ్రామంలో భక్తులు వారివారి మొక్కులు చెల్లించి అమ్మవారి కృపకు పాత్రులు అయినట్లు వారు తెలిపారు. అమ్మవారికి అభిషేకాలు నిర్వహించి అమ్మవారి ప్రతిమను గ్రామ పుర వీధుల గుండా ఊరేగించినట్లు గ్రామస్తులు తెలిపారు.

## కమీషనర్‌కు ఘనంగా వీడ్కోలు


కమీషనర్‌ను సన్మానిస్తున్న నాయకులు

హిందూపురం టౌన్, మార్చి 28 ప్రభాతవార్త : హిందూపురం మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కోడెల వెంకటేశ్వరరావు ఇక్కడి నుండి నరసాపురంకు బదిలీ కావడంతో మంగళవారం పట్టణంలోని ఓ భవనంలో వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా, టిడిపి కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కమీషనర్‌ను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు పురం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలు మరువలేనివని పలువురు కొనియాడారు.

## నారా లోకేష్‌కు న్యాయవాదుల వినతి


నారా లోకేష్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం, మార్చి 28 ప్రభాతవార్త : యువగళం పాదయాత్ర చేపడుతున్న తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు హిందూపురం బార్ అసోసియేషన్ తరుపున పలువురు న్యాయవాదులు కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా గతంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామి మేరకు రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని, యువ న్యాయవాదులకు ఇస్తున్న లా నేస్తంను 5 వేల నుండి 10 వేల రూపాయలకు పెంచాలని, న్యాయవాదులకు ఇచ్చే కార్పస్‌ఫండ్‌ను వంద కోట్ల నుండి 200 కోట్లకు పెంచాలని అదేవిధంగా న్యాయవాదులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, న్యాయవాదుల మరణభృతి 4 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని నారా లోకేష్‌కు అందచేశారు.

## నియోజకవర్గం సమన్వయకర్తగా ఆదర్శ్‌కుమార్


బిజెపి నాయకులు ఆదర్శ్‌కుమార్

హిందూపురం టౌన్, మార్చి 28 ప్రభాతవార్త
భారతీయ జనతాపార్టీ హిందూపురం సమన్వయకర్తగా బిజెపి నాయకులు ఆదర్శ్‌కుమార్‌ను ఎంపిక చేస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్‌కుమార్ మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో బిజెపిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని, నియోజకవర్గం సమన్వయకర్తగా తనను ఎంపిక చేసినందుకు రాష్ట్ర, స్థానిక నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక బిజెపి నాయకులు ఆదర్శ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్‌సి, ఎస్‌టి కమిటీ సభ్యునిగా శంకర్


నియామక ఉత్తర్వులు అందుకుంటున్న శంకర్

హిందూపురం, మార్చి 28 ప్రభాతవార్త
ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యునిగా హిందూపురం పట్టణానికి చెందిన శంకర్‌ను నియమిస్తూ మంగళవారం పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్తీక్ నియామక ఉత్తర్వులు అందచేశారు.

## మహిళల అభివృద్ధి ముఖ్యమంత్రి ధ్యేయం

- రూ.4.1 కోట్ల మూడవ విడత ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్


ఆసరా చెక్కును అందచేస్తున్న ఎంఎల్‌సి ఇక్బాల్

లేపాక్షి, మార్చి 28 ప్రభాతవార్త
గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల్లోని పేద మహిళల అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం లేపాక్షిలోని ఆర్‌జెహెచ్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వైఎస్ఆర్ ఆసరా 3వ విడత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. గత ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు రుణాలు మాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చిన అనంతరం రుణమాఫీ చేయకుండా మహిళలను మోసం చేశారన్నారు. వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళా సంఘాల అభివృద్ధి కోసం కృషి చేయడంతో పాటు డి గ్రేడ్‌లో వున్న సంఘాలు ఏ గ్రేడ్‌లోకి రావడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో వుంచుకుని ఏ ప్రభుత్వం మేలు చేసిందో ఆ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. ఏరియా కో ఆర్డినేటర్ రామిరెడ్డి మాట్లాడుతూ మొదటి విడత మండలానికి 4.10 కోట్లు, రెండవ విడత 4.11 కోట్లు, మూడవ విడత 4.11 కోట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళలు ఈ మొత్తాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మెరుగుపడాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఆదినారాయణ, ఎంపిడిఒ నరసింహనాయుడు, జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్‌ఎంపిపిలు అంజనరెడ్డి, నీలావతి, కో ఆప్షన్ సభ్యులు బషీర్, కోడిపల్లి సర్పంచు మంజునాథ్, కంచిసముద్రం ఎంపిటిసి ఆదినారాయణ, ఎపిఎం జయచంద్ర, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి

## ఎల్‌జి రకం మొక్కజొన్న సాగుతో అధికదిగుబడులు


రైతు నాగప్ప వ్యవసాయ క్షేత్రంలో పంట దిగుబడిని చూపుతున్న దృశ్యం

కొత్తచెరువు,మార్చి 28, ప్రభాతవార్త : ఎల్‌జి రకం మొక్కజొన్న సాగుతో రైతులు అధికదిగుబడులు పొందుతారని ఆ కంపెనీ ప్రతినిధి హరికుమార్, కంపెనీ డీలర్ మల్లికార్జునలు తెలియజేశారు. మంగళవారం సదరు కంపెనీ రకం మొక్కజొన్న సాగు చేసిన అధికదిగుబడి సాదించిన మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన రైతు నాగప్ప వ్యవసాయ క్షేత్రంలో ఈ మేరకు ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ తాను ఆరు ఎకరాలలో ఈ వంగడం సాగు చేయడంజరిగిందని, ఎకరాకు 30 నుండి 40 క్వింటాళ్ళ దిగుబడి వచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాలకు చెందిన పలువురు రైతులు పంటను సందర్శించి రైతు నాగప్ప, కంపెనీ ప్రతినిధి, డీలర్లను ప్రత్యేకంగా అభినందించారు.

## ఎలాంటి చర్చకైనా ఆధారాలతో సిద్ధం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

పుట్టపర్తిరూరల్, మార్చి 28, ప్రభాతవార్త : 400 రోజులపాటు 4 వేల కిలో మీటర్ల మేర సాగే నారాలోకేష్ యువగళం పాదయాత్రలో భాగంగా ఓబుళదేవరచెరువు మండలంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి చేసిన విమర్శలకు తాము కట్టుబడి ఉన్నామని, వారిపై విరుచుకు పడుతూ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి విసిరిన సవాలును స్వీకరిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం పుట్పుటర్తి తెదేపా కార్యాలయం నందు వారు విలేకరులతో మాట్లాడుతూ, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి విసిరిన సవాల్ మేరకు తాము వచ్చే నెల 2వ తేదిన సత్యమ్మ దేవాలయం వద్ద ఆధారాలతో సహా పుట్టపర్తి అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా సిద్ధంగా ఉంటామన్నారు. ఈ సమావేశంలో పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బి.రామాంజినేయులు,మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, గూడూరు ఓబులేసు, చిమిరాల సుధాకర్, మర్రెడ్డి, శ్రీరాములు, సుబ్రమణ్యం, చంద్ర, మనోహర్, శంకర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ నెట్టికంటుని ప్రాకారోత్సవం

- శ్రీ నెట్టికంటుని ఆలయంలో ఈనెల 30న శ్రీ సీతారాముల కళ్యాణం


శ్రీ నెట్టికంటుని ప్రాకారోత్సవం దృశ్యం.

గుంతకల్లు, మార్చి 28 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో శ్రీవారికి అతి ప్రీతికరమైన వారములలో ఒకటిగా మంగళవారంను పురస్కరించుకుని సాయంత్రం ఆలయ అధికారుల పర్యవేక్షణలో ఆలయ అర్చక బృందం సాంప్రదాయపద్దతిన దేవాలయ ప్రాకారోత్సవంను వైభవంగా నిర్వహించారు. సదరు ప్రాకారోత్సవ కార్యక్రమంలో వివిద ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తాదులు పాల్గొని శ్రీవారి సేవలో తమతమ మొక్కులను తీర్చుకున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 30వ తేదీ గురువారం శ్రీవారి ఆరాధ్యదైవం శ్రీరామనవమి పర్వదినము ఉదయం 9:30గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణంను హిందూ ధార్మిక వైధిక సాంప్రదాయ బద్దంగా అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు దేవస్థానం అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. సదరు కళ్యాణ మహోత్సవంను తిలకించేందుకు భక్తాదులకు ప్రత్యేక వసతుల ఏర్పాట్లు కల్పిస్తున్నామని, కార్యక్రమంను భక్తాదులు విరివిగా పాల్గొని విజయవంతం చేస్తూ శ్రీవారి సేవల తిలకింపుతో పునీతులవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

## శ్రీ నెట్టికంటుని హుండీల ఆదాయం రూ.43,10,744లు

- స్వర్ణం 4 గ్రాములు, రజతం 1,309గ్రాములు.
- అన్నదానం హుండీ రూ.52,260లు,


భక్తులు ఆయా హుండీల ద్వారా శ్రీనెట్టికంటునికి సమర్పించుకున్న కానుకల లెక్కింపు దృశ్యం.

గుంతకల్లు, మార్చి 28 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానంలో రాష్ట్ర దేవాదాయంశాఖ ఆదేశాల ఉత్తర్వుల మేరకు శ్రీస్వామి వారికి భక్తులు సమర్పించుకున్న కానుకల హుండీల లెక్కింపు మంగళవారం దేవాదాయశాఖ ప్రత్యేక అధికారితో పాటు ఆలయ అధికారుల సంయుక్త పర్యవేక్షణలో జరిగింది. సదరు హుండీల లెక్కింపు ముగింపుతో సాయంత్రం ఆలయ అధికారులు తెలిపిన వివరాల మేరకు శ్రీస్వామి వారికి వివిద హుండీల ద్వారా 07-02-2023 నుండి 27-03-2023 వరకు గల 49 రోజులకు గాను రూ.43,10,744ల నగదు, 4 గ్రాముల స్వర్ణంతో పాటు 1,309 గ్రాముల రజతం (వెండి) భక్తాదులు కానుకల రూపంలో సమర్పించుకున్నారు. ఈక్రమంలోనే భక్తుల కానుకల రూపేణా ప్రత్యేక అన్నదానం హుండీల ద్వారా రూ.52,260లు నగదు ఆదాయం లభ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుగుణమ్మ,ఆర్‌టిసి హనుమాన్ సేవాసమితి సభ్యులు, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా కసాపురం బ్రాంచి అధికార సిబ్బంది, బళ్లారి ప్రాంతంకు చెందిన శ్రీ వీరభద్ర సేవాసమితి సభ్యులు, దేవాలయ అధికారులు, సిబ్బంది, కసాపురం పోలీస్‌స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళానికి తరలిన బిసి నేతలు


యువగళానికి వెళ్తున్న దృశ్యం

అగళి, మార్చి 28 ప్రభాతవార్త : మండలంలోని బిసి యాదవ కులస్తులంతా నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థికంగా వెనుకబడిన పరిస్థితి తదితర విషయాలను నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం యాదవులకు సముచిత స్థానం కల్పించాలని వారు లోకేష్‌ను కోరారు. రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు తాలూకా తెలుగు యువత ఉపాధ్యక్షులు కెంచు యాదవ్ ఆధ్వర్యంలో యాదవులు యువగళానికి తరలారు.

## కేఆర్‌పీపీ గెలుపుకై 101 డోళ్లను పంపిణీ చేసిన అభిమాని

బళ్లారి, మార్చి28, ప్రభాతవార్త ; కేఆర్‌పీపీ పార్టీ గెలుపుకై ఆ పార్టీ నాయకుడు గాలి జనార్దన్‌రెడ్డికి గతంలో 101 గొర్రెలను దానంగా ఇచ్చినట్లు, అలాగే నేడు కేఆర్‌పీపీ బళ్లారి నగర అభ్యర్థి గాలి జనార్దన్‌రెడ్డి భార్య లక్ష్మిఅరుణ గెలుపుకై నేడు 101 డోళ్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు గాలి జనార్దన్‌రెడ్డి అభిమాని యమనూరప్పపుండేగౌడ తెలిపారు. కళ్యాణ కర్ణాటక ప్రాంతంలో కొత్తగా స్థాపించిన కళ్యాణరాజ్యప్రగతి పక్ష (కేఆర్‌పీపీ) గెలుపుకోసం భీరలింగేశ్వరస్వామి ఆశీర్వాదంతో పార్టీ సంస్థాపకుడు గాలి జనార్దన్‌రెడ్డికి ఇంతకముందు గంగావతిలో 101 గొర్రెలను దానంగా ఇచ్చినట్లు, నేడు కూడా కేఆర్‌పీపీ బళ్లారి అభ్యర్థి లక్ష్మిఅరుణ గెలుపుకై 101 డోళ్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కేఆర్‌పీపీ పార్టీ సంచలనం సృష్టిస్తుందని, కాంగ్రెస్, బీజేపీ, జేడీఎస్ పార్టీలతో విసుగెత్తిన ప్రజలు కేఆర్‌పీపీ పార్టీకి పట్టం కడతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేఆర్‌పీపీ పార్టీ అభ్యర్థి లక్ష్మిఅరుణకు ఒక డోలును పంపిణీ చేసి, మిగిలిన వాటిని తాను కళాకారులకు పంపిణీ చేస్తానని చెప్పారు. ఈ సందర్భంలో శ్రీధర్, విరుపాక్షి, వీరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేయర్ ఎన్నికలు.....

- ఉమాదేవిశివరాజ్‌కు అవకాశం ఇవ్వండి
- కర్ణాటక రాష్ట్ర శ్రీమాదారా చెన్నయ్య సంఘం డిమాండ్

బళ్లారి, మార్చి28, ప్రభాతవార్త ;
బళ్లారి మహానగరపాలికె ఎన్నికలు బుధవారం జరగనున్నట్లు మాదిగ సమాజానికి చెందిన 7వ వార్డు కార్పొరేటర్ ఉమాదేవిశివరాజ్‌కు మేయర్ స్థానానికి ఎంపిక చేయాలని కర్ణాటక రాష్ట్ర శ్రీమాదార చెన్నయ్యసంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.హెచ్.హనుమేష్ డిమాండ్ చేశారు. బళ్లారిలో మంగళవారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన బళ్లారి మహానగరపాలికె మేయర్ స్థానం ఎస్సీ జాతులకు రిజర్వేషన్ కేటాయించబడినందున బళ్లారి నగరంలోని 7వ వార్డు కార్పొరేటర్ బాపూజీనగర్‌కు చెందిన ఉమాదేవిశివరాజ్ మాదిగ సమాజానికి చెందిన ఏకైక మహిళా కార్పొరేటర్‌గా ఉన్నారని, ఆమెను ఎన్నిక చేయాలని విజ్ఞప్తి చేశారు. తమ సమాజానికి చెందిన మహిళను మేయర్‌గా ఎంపిక చేస్తే రానున్న విధానసభ ఎన్నికల్లో తమ సమాజం ప్రజలంతా కాంగ్రెస్‌కు మద్దతు తెలిపి అభ్యర్థుల గెలుపుకు దోహదపడతారని తెలిపారు. పత్రికాగోష్టిలో ఎం.నారాయణ, డి.చిదానంద, డి.దుర్గప్ప, హనుమేష్, గురురాజ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రౌండ్‌లో మొక్కలు నాటిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

- హాజరైన ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, జైకిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్


పోలీస్ గ్రౌండ్‌లో మొక్కలు నాటుతున్న ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త : పట్టణంలోని పోలీస్ గ్రౌండ్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాజేష్ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను స్వీకరించారు. మంగళవారం ఉదయం జరిగిన కార్యక్రమానికి ఎస్ఐ టి.పి.వెంకటస్వామి, జైకిసాన్ ఫౌండేషన్ ఛైర్మెన్ నాగమల్లి ఓబులేష్ ముఖ్య అతిధులుగా హాజరై ఆయనతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి వదిలేకుండా వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేసి సంరక్షించే బాధ్యతను ఉపాధ్యాయుడు రాజేష్ తీసుకోవడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఉపాధ్యాయుడు రాజేష్ పిలుపునిచ్చారు.

## బీజేపీ ఉరవకొండ అసెంబ్లీ కన్వీనర్‌గా శ్రీరామ్ నిరంజన్‌గుప్త


బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీరామ్ నిరంజన్‌గుప్త

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త : బీజేపీ ఉరవకొండ అసెంబ్లీ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన శ్రీరామ్ నిరంజన్‌గుప్త నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు నియామకపు ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నిరంజన్‌గుప్త విలేఖరులతో మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అసెంబ్లీ కన్వీనర్‌గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీను ఉరవకొండ నియోజకవర్గంలో మరింత బలోపేతం చేయడానికిగాను అందరి సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. కాగా శ్రీరామ్ నిరంజన్‌గుప్త అసెంబ్లీ కన్వీనర్‌గా నియమితులైనందుకుగాను పార్టీ మండల అధ్యక్షులు సి.వన్నప్ప ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు.

## ఏప్రిల్ 5న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- పోస్టర్లు విడుదల చేసిన సీపీఎం, అనుబంధ సంఘాల నాయకులు

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త : కార్మిక, కర్షక హక్కులకై మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఓడించడానికి ఏప్రిల్ 5న సీఐటీయు, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమంను జయ ప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.మధుసూదన్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ.రంగారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంవద్ద మంగళవారం వారు ఛలో ఢిల్లీ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం నెలకు 26వేల రూపాయలు, పెన్షన్ 10వేల రూపాయలు, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్, టైమ్ స్కేల్, స్కీం వర్కర్లు, డైలీవేజ్, కంటింజెంట్ ఉద్యోగుల కార్మికుల రెగ్యూలరైజేషన్, సీపీఎస్ రద్దు, ఓపిఎస్ పునరుద్ధరణ తదితర డిమాండ్లతో ఈ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశులు, ఉజ్జినప్ప, వెంకటేశు, రాము తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి

- వాలంటీర్లతో ఎస్‌కేపీ డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకులు పి.జనార్ధనశాస్త్రి


ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్‌కేపీ డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకులు పి.జనార్ధనశాస్త్రి

ఉరవకొండ, మార్చి 28 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఎస్‌కేపీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీనియర్ అధ్యాపకులు పి.జనార్ధనశాస్త్రి సూచించారు. ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లచే మండల పరిధిలోని లత్తవరం తండా గ్రామంలో గత నాలుగు రోజులుగా కొనసాగుతున్న ప్రత్యేక శిబిరాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వాలంటీర్లనుద్దేశించి మాట్లాడుతూ సమాజానికి చేతనైనంత సేవలను అందించడం ద్వారా ఉత్తమ జీవనాన్ని కొనసాగించవచ్చునని అన్నారు. వాలంటీర్లు తమ దత్తత గ్రామాల్లో ఇంటింటి సర్వేను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, అధ్యాపకులు బి.రామాంజినేయులు, కె.హనుమంతరెడ్డి, డా॥కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైరు తెగిపడి బూడిదైన మామిడి తోట


మామిడి చెట్లు కాలిన దృశ్యం

అగళి, మార్చి 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని నర్సాంబుది పొలిమేర్లలో రంగదామప్ప, తిమ్మప్ప, శివన్న అనే రైతుల మామిడి పొలంపై విద్యుత్ వైరు తెగిపడటంతో మామిడి చెట్లుకాలి బూడిద అయ్యాయి. ఫలితంగా రైతులకు రూ.2 లక్షలు నష్టం వాటిల్లిందని రైతులు మొర పెట్టుకున్నారు. ఉన్నఫలంగా విద్యుత్ వైర్ షార్ట్ సర్క్యూట్ కావడం వల్ల మామిడి తోట కాలిపోయిందని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు.

## పిల్లలను ఎన్నికల ప్రచారంలో ఉపయోగించుకుంటే చర్యలు తప్పవు

- జిల్లాధికారి పవన్‌కుమార్‌మాలపాటి


సభలో ప్రసంగిస్తున్న జిల్లాధికారి పవన్‌కుమార్ మాలపాటి

బళ్లారి, మార్చి28, ప్రభాతవార్త ; 2023 కర్ణాటక విధానసభ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రచార కార్యంలో 18 సంవత్సరాల్లోపు పిల్లలను వినియోగించరాదని జిల్లా బాలకార్మిక యోజనా సొసైటీ అధ్యక్షుడు, జిల్లాధికారి పవన్‌కుమార్ మాలపాటి ఆదేశించారు. జాతీయ పిల్లల హక్కుల కమిషన్ సూచనల మేరకు ఎన్నికల కార్యాల్లో ఏ రాజకీయ పార్టీలు మైనార్టీ పిల్లలను ప్రచారంలో పాల్గొనకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఒకవేళ ఆదేశాలు ధిక్కరిస్తే అటువంటి రాజకీయ పార్టీ నాయకులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లాధికారి హెచ్చరించారు.

03ATP28_03ATP28.qxd 28-03-2023 PM 11:29 Page 1



# 3 నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## - విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే యాక్ట్-25 ప్రకారంగా చర్యలు - అనంతపురం డిఈఓ ఎం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

ఏప్రిల్ మూడో తేది నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్ తెలిపారు. నగరంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏసి గోవిందనాయక్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డీఈఓ మాట్లాడుతూ.. ఏప్రిల్ మూడో తేది నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 139 పరీక్ష కేంద్రాల్లో 35,310 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించిన ప్రశ్న పత్రాలను ఇప్పటికే ఆయా పోలీసు స్టేషన్లకు తరలించి భద్ర పరిచామన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో బెంచీలు, లైట్లు, ఫ్యాన్లు, తాగునీరు మరుగుదొడ్లు తదితర వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఎండ తీవ్రంగా ఉండడం వలన ప్రతి పరీక్ష కేంద్రం వద్ద మెడికల్ సిబ్బంది ఓఆర్ఎస్ పాకెట్లు నిల్వ ఉంచుకుని ఉంటారన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు బస్సు సౌకర్యం కూడా కల్పించనున్నారు. విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని గట్టి చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.



మాట్లాడుతున్న డిఇఓ ఎం.సాయిరామ్

# రంజాన్ మాసంలో అపద్దాలు మాట్లాడకు మేయర్

## - ఎన్ని కోట్ల నిధులు తెచ్చి నగరాభివృద్ధి చేశావు - తెలుగుదేశం మైనార్టీ నాయకుల సూటి ప్రశ్న

అనంతపురం అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త

మేయర్ వసీం రంజాన్ మాసంలో కూడా అపద్దాలు మాట్లాడుతున్నావని అల్లాహ్ కూడా నిన్ను క్షమించడని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం టిడిపి అర్బన్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నగరాధ్యక్షులు అజీజ్, సెక్రెటరీ రఫీ, రుద్రంపేట మైనార్టీ అధ్యక్షులు ఎస్ఎం బాషా, మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. నీవు మేయర్‌గా ఎన్నికైనప్పటి నుంచి ఎన్ని కోట్లు నిధులు తెచ్చి నగరాభివృద్ధికి పాటు పడ్డావో చెప్పాలన్నారు. ప్రభాకర్ చౌదరి నగరాన్ని అభివృద్ధి చేయలేదని, మా ఎమ్మెల్యేనే అభివృద్ధి చేశ్యాడని మాట్లాడుతున్నావు. నగరంలో రోడ్లన్నీ గుంతల మయంగా ఉన్నాయి. రోడ్ల గుంతలు పూడ్చు చాలు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో డంపింగ్ యార్డు తరలిస్తామని హామీ ఇచ్చారు.. కదా మీరు ఎంత వరకు చేశారో చెప్పాలన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మా ప్రభాకర్ చౌదరి అన్న మాత్రమే నగరాభివృద్ధికి పాటుపడ్డారని, బస్టాండ్ రోడ్లు ఎవరు వేశారో చెప్పాలన్నారు. అసలు మీ పార్టీ మ ఉస్లింలకు ఏం చేసిందో చెప్పాలని, రంజాన్‌తోఫా తొలగించారు. దుల్హాన్ పథకంకింద ఎంత మంది లబ్దిదారులను ఎంపిక చేశారో చెప్పాలన్నారు. కేవలం మీ యూట్యూబ్ ఛానల్స్, సాక్షి ఛానల్స్‌తో మాట్లాడితే సరిపోతుందా అన్నారు. తెలుసుకుని మాట్లాడాలని, నీకు దమ్ముంటే చర్చకు రావాలని, మేము చేసిన అభివృద్ధి ఏదో చూపిస్తామని మీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ఏందో చెప్పాల న్నారు. సమావేశంలో షౌకత్, షఫీ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ నాయకులు

# నేటి తరానికి ఆదర్శం దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి

## - ఏపియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ సంతాప సభ - శ్రీనాథ్‌రెడ్డి సేవలను కొనియాడిన ప్రముఖులు

అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో

మాజీ ప్రెస్ అకాడమీ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి భావితరాలకు ఆదర్శమని పలువురు వక్తలు కొనియాడారు. అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపియు డబ్ల్యూజే) ఆధ్వర్యంలో మంగళవారం సంతాప సభను నిర్వహించారు. కార్యక్రమంలోముఖ్య అతిథిగా వికె.రంగారెడ్డితోపాటు పలువురు ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. సంతాప సభలో వికె. రంగారెడ్డి మాట్లా డుతూ.. జర్నలిజం కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి దేవిరెడ్డి శ్రీనాథ్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన కలం యోధుడు దేవిరెడ్డి అని గుర్తు చేశారు.

రాయలసీమ అభివృద్ధికి, నీటి పారుదల రంగంలో జరిగిన పురోగతిలో శ్రీనాథ్‌రెడ్డి పాత్ర మరువలేనిదని చెప్పారు. రాయలసీమ సమస్యలపై, పేదల కష్టాలపైన ఎన్నో వార్తలు ప్రచురించి పరి ష్కారానికి తోడ ఆపటు అందించిన వ్యక్తి అని తెలిపారు. ఏపియుడబ్ల్యూజే జిల్లా కన్వీనర్ పయ్యావుల ప్రవీణ్ మాట్లాడుతూ.. శ్రీనాథ్‌రెడ్డి ఆశయాలను, ఆయన ఆకాంక్షను ముందుకు తీసుకెళ మని చెప్పారు. ప్రెస్ అకాడమీ చైర్మ న్‌గా పాత్రికేయులుకు మంచి చేయడానికి తనవంతు కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో మాట్లాడిన పవులురు వ్యక్తులు శ్రీనాథ్‌రెడ్డితో ఉన్న అనుబం ధాన్ని జర్నలిజంలో ఆయనకు ఉన్న నిబద్ధతను గుర్తు చేసుకునా్రు. సం తాప సభలో ఏపియుడబ్ల్యూ జిల్లా కో కన్వీనర్ అయిన బాషా, మంజునాథ్, జిల్లా కమిటీ సభ్యులు కెవి.కుమార్, ప్రదీప్‌కు మార్‌రెడ్డి లోకరాజు, చౌడప్ప, చలపతి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షు లు మహ్మద్ రసూల్, ఐజేయు సభ్యులు ప్రభాకర్‌నాయుడు, జర్నలిస్టులు వేణుగోపాల్, భాస్కర్‌రెడ్డి, రామ చంద్ర, సనప రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



దేవిరెడ్డి శ్రీ నాథ్ రెడ్డి చిత్రపటం



నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు



మాట్లా డుతున్న వికె రంగారెడ్డి

# కార్మికుల సంక్షేమమే వైసీపీ లక్ష్యం

## - ఘనంగా వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

అనంతపురం సిటీ, మార్చి 28 ప్రభాతవార్త

కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని ఆ దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని పలువురు నేతలు కొనియాడారు. వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా వైకాపా కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చారు. వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొర్రపాడు హుస్సేన్ పీరా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మేయర్ మహ్మద్ వసీం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ జెండాను ఆవిష్కరించి దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే కార్మికులను కలిగి ఉందని, కార్మికుల సంక్షేమం అభివృద్ధికై నాలుగేళ్ల పాలనలోనే అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆర్టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడం, ఔట్‌సోర్సింగ్‌ఉద్యోగుల కోసం ఆప్కార్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించడం, కార్మికులకు జీతాలు పెంచడం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్లు మీసాల రంగన్న, రాగే హరిత, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వక్ఫ్‌బోర్డ్ జిల్లా అధ్యక్షులు కాగజ్‌ఘర్ రిజ్వాన్, అనుబంధ సంఘాల జోనల్ ఇన్‌చా ర్జులు బిసి రమేష్‌గౌడ్, రిలాక్స్ నాగరాజు, మాజీ ఏడిసిసి బ్యాంకు చైర్మన్ పామిడి వీరాం జినేయులు, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రిస్వామిరెడ్డి, నగరాధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి, అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మో హన్‌రెడ్డి, మహిళా నేతలు కృష్ణవేణి, కొండమ్మ, భారతి, శోభారాణి, రాధాయాదవ్, కార్పొరేటర్లు కమల్‌భూషణ్, శ్రీనివాసులుతోపాటు పలువురు వైసీపీ నేతలు పాల్గొన్నారు.



మహానేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైసీపీ నేతలు

# అంతర్జాతీయ సోషల్ ఇంపాక్ట్ అవార్డు అందుకున్న విజయసాయికుమార్

అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో

ది అమెరికన్ యూనివర్సిటీ ఫర్ గ్లోబర్ పీస్, యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ ఫర్ గ్లోబల్ పీస్ సంస్థ యుకె.బ్రాంచ్ (ఎయుజిపి/యుఎన్ యుజిపి) వారు అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ సేవలకు ప్రతియేటా ఇచ్చేటువంటి అంతర్జాతీయ సోషల్ ఇంపాక్ట్-2023 అవార్డును బెంగుళూరులో గాంధీ భవన్‌లో డాక్టర్ ప్రోతిమ మధు కిషన్ ఎయుజిపి/యుఎన్‌యుజిపి వైస్ ఛాన్స్‌లర్, మిస్టర్ జాసన్ చా అడ్వైజర్, మిస్సెస్ లిసాకిమ్, అంబాసిడర్ యుఎన్‌యుజిపి, దయానా లోనస్పాన్, ఫౌండర్ ప్రెసిడెంట్ కర్ణాటక యూత్ అసోషియేషన్, మిస్టర్ శివ రు ద్రయ్య స్వామి, అంతర్జాతీయ ప్రొనెక్త అకాడమి, తదితరుల చేతులు మీదుగా సాయిట్రస్టు అధ్యక్షులు విజయసాయి కుమార్ అందుకున్నారు. గత 30 సంవ త్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతినిత్యం వందలాది మందికి ఆకలి తీరుస్తూ వైద్య శిభిరాలు ద్వారా, గుండె ఆపరేషన్‌ల ద్వారా ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతూ ఏ విద్యార్థి కూడా పేదరికంతో విద్య ఆపకూడదనే సం కల్పంతో ఎంతో మందికి విద్యా దానం చేస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారికి వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటూ, ఏ వ్యక్తి కూడా అనాధగా చనిపోకూడదనే సం కల్పంతో ప్రతి నిత్యం ఎంతో మంది అనాధలు, అభాగ్యులకు సేవలం దిస్తున్నందుకు ఈ అవార్డును అందజేశారు.



అవార్డు అందుకుంటున్న విజయసాయికుమార్

# బిసి కులగణన చేయాల్సిందే..

## - ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా గర్జించిన బిసి నేతలు
## - అత్యధిక సంఖ్యలో పాల్గొన్న అనంత బిసి సంక్షేమ సంఘం నాయకులు

అనంతపురం టౌన్, మార్చి 28 ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా 52 శాతం ఉన్న బిసిలకు కులగణన చేపట్టి 27 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న నివేదికలో నోటికి అమలుకు నోచుకోవడం లేదు. తక్షణమే 2021 జనాభా లెక్కల సేకరణలో భాగంగా వెనుకబడిన కులాల వివరాలను సేకరించి రాజకీయ ఆర్థిక వాణిజ్య విద్యా రంగాల్లో సమన్యాయం చేకూర్చాలని బిసి సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర, రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర గౌడ్ డిమాండ్ చేశారు. బిసి కులగణన చేయాలని డిమాండ్ చేస్తూ.. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ అధ్యక్షతన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద తలపెట్టిన ధర్నాలో బిసి నేతలు గర్జించారు. ధర్నాలో వైసీపీ ఎంపిలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు, బిఆర్ఎస్ పార్లమెంట్ సభ్యులు, వామ పక్షాల నేతలు హాజరై తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జోగి రాజేంద్ర, రాష్ట్ర కార్యదర్శి సురేంద్రగౌడ్ మాట్లాడుతూ.. బిసి కులాల గణన చేపట్టాలని, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభు త్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండి పడ్డారు. బిసి కుల గణన జరగని కారణంగా రాజ్యాంగపరంగా తమకు రావాల్సిన అనేక హక్కులను కోల్పోవాల్సిన దుస్థితి నెలకొందని వాపో యారు. బిసిల ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం బిసిల ఆత్మాభి మా నాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరించడం మంచిదికాద న్నారు. బీసీల హక్కులను కాల రాసే విధంగా వ్యవహరిస్తే రాబోవు కాలంలో గట్టి గుణపా ఠం చెబుతామని జోగి రాజేంద్ర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు వెంకటేష్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న బిసి సంక్షేమ సంఘం నేతలు

# ఇన్‌చార్జ్ జిసిడిఓగా శాంతాబాయి బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఇన్‌చార్జ్ జిసిడిఓగా శాంతాబాయి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పని చేస్తున్న జిసిడిఓ రెబెకా (స్కూల్ అసిస్టెంట్)ని నాలుగు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ మాతృశా ఖకు సరెండర్ చేయడం జరిగింది. దీంతో గార్లదిన్నె మండల కొప్పలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎంగా పని చేస్తున్న శాంతాబాయిని ఇన్ చార్జ్ జిసిడిఓగా నియమిస్తూ డీఈఓ, ఎపిసి ఎం.సాయిరామ్ సోమవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా ఆమె బాధ్యతలు స్వీకరించింది. రెగ్యులర్ జిసిడిఓ వచ్చేంత వరకు ఈమె ఆ పోస్టులో కొన సాగనున్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ జిసిడిఓ మాట్లాడుతూ.. ఉన్నతా ధికారులు ఆదేశాల మేరకు తమ విధులను నిబంధనల ప్రకారంగా నిర్వర్తిస్తానని తెలిపారు. జిల్లాలోని కెజిబివిల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



ఇన్‌చార్జ్ జిసిడిఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న శాంతా బాయి

# వేసవి సెలవులు మాకొద్దు

## - విద్యా వ్యవస్థను నాన్ వెకేషన్ డిపార్ట్‌మెంట్‌గా ప్రకటించాలి - 12 నెలలు పని చేస్తాం - 30 రోజుల సంపాదిత సెలవులు ఉపాధ్యాయులకు ఇవ్వండి - నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ నేతలు

అనంతపురం న్యూటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

వేసవి సెలవులు మాకొద్దు అని నవ్యాంధ్ర టీచర్స్ అసోషియేషన్ రా ష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావులు ప్రకటనలో కోరారు. విద్యా వ్యవస్థను నాన్ వెకేషన్ డిపార్ట్‌మెంట్‌గా ప్రకటించాలన్నారు. ఇతర విభాగాల వలె 12 నెలలు పని చేస్తామని తెలిపారు. ఇతర విభాగాలకు వచ్చే విధంగా 30 రోజుల సంపాదిత సెలవులు ఉపాధ్యాయులకు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యాయులకు వేసవి సెలవులు రద్దు చేసి, ఉపాధ్యాయులను నాన్ వెకేషన్ డిపార్ట్‌మెంట్‌గా ప్రకటించి 30 రోజుల సంపాదిత సెలవులు ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ అగునట్లు చూడాలని ప్రభుత్వానికి తెలియజేశారు.

# సాకే శైలజానాథ్ పుట్టిన రోజు సందర్భంగా రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ

గార్లదిన్నె, మార్చి 28 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మం గళవారం కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి అధ్యక్షులు మాజీ మంత్రి సాకే శైలజానాథ్ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన అభిమానులు ఆరోగ్య కేంద్రంకు వచ్చినటువంటి రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర రాజకీయాలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందినటువంటి వ్యక్తుల్లో మాజీ మ ంత్రి సాకే శైలజానాథ్ కూడా ఉండడం ఈ నియోజకవర్గ కేంద్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి పదంలో నడిపించినటువంటి వ్యక్తుల లో గర్వించ దగ్గ వ్యక్తిగా మనం చెప్పుకోవచ్చని అందుకు భవిష్యత్తులో మరిన్ని రాజకీయ ఉన్నత పదవులు చేపట్టి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగాఉండాలని కోరుకుంటూ ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ బ్రెడ్లు, పండ్లు పంపిణీ కార్యక్ర మం చేపట్టడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.భాస్కర్‌రెడ్డి, ఉప్పర రామాంజి నేయులు, హరి, రాము, ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలి : ఏపియుడబ్ల్యూజే

## - కలెక్టర్‌కు ఏఓకు వినతిపత్రం అందజేత

అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో

ఈ నెలాఖరుతో రెన్యూవల్ చేసిన అక్రిడిటేషన్ల గడువు ముగియనున్న నేపథ్యంలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వరి ంకగ్ జర్నలిస్టు (ఏపియుడ బ్ల్యూజే) జిల్లా కన్వీనర్ పయ్యావుల ప్రవీణ్, కమిటీ సభ్యులు డిమాండ్ చేశ్యారు. ఇవాళ కలెక్టరేట్‌లో ఈ మేరకు కలెక్టర్ ఏఓ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశ్యారు. అక్రిడిటేషన్లను రెన్యూవల్ చేయాల్సివస్తే 2021లో ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లాలో మంజూరు చేసిన అన్నింటిని నిబం ధనలు పక్కన పెట్టి బేషరతుగా రెన్యూవల్ చేయాలని లేఖలో పేర్కొన్నారు. అక్రిడిటేషన్‌ల మంజూరు కోసం వచ్చే కొత్త కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలో పని చేస్తున్న, అర్హత ఉన్న జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజే నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ జూమ్ కాన్ఫరెన్స్

అనంతపురం క్రైం, మార్చి 28 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి జిల్లాలోని ఎస్సై, ఆపై స్థాయి పోలీసు అధికారులతో మంగళవారం జూమ్ కన్ఫరెన్స్ నిర్వహించి యన్‌డిపిఎస్ కేసుల్లో స్మాల్ క్వాంటిటి, ఇంటర్మీడియెట్ క్వాంటిటి, కమర్షియల్ క్వాంటిటి కేసులను (20 కిలోల కంటే ఎక్కువ మోతాదులో ఉన్న గంజాయి) సమీక్ష చేశారు. జిల్లాలో 2021 సంవత్సరం నుంచి నమోదైన ఎన్‌డిపిఎస్ కేసుల్లో ఉన్న నింధితులను మెయిన్ అఫెండర్స్, పెడ్లర్స్, కంజ్యూమర్స్ కెటగిరిలుగా విభజించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో అదనపు ఎస్పీ ఇ.నా గేంద్రుడు, జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, ఆయా పోలీసు కార్యాలయాలు/పోలీసుస్టేషన్‌ల నుంచి పాల్గొన్నారు.




జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న దృశ్యం

# పాదయాత్రలో టిడిపి నేతలు





పాదయాత్రలో నారా లోకేష్‌తోపాటు నడుస్తున్న టీడీపీనేతలు

అనంతపురం అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువగళం పాదయాత్రలో 53వ రోజు సందర్భంగా పాలసముద్రం గోరంట్ల మండలం పెనుకొండ నియోజకవర్గంలో నేడు ఈ రాష్ట్రంలోని అవినీతి పాలన చమరగీతం పాడేందుకు లోకేష్‌బాబు పాదయాత్రలో అడుగులో అడుగేస్తూ అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీధర్, కాపు కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీనరసింహ, ఎన్‌బికె ఫ్యాన్స్ నగర అధ్యక్షులు శ్రీధర్, తెలుగు యువత నాయకులు అనిల్‌కుమార్, సునీత దితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలల్లో జోనల్ నేరతాన్, అబాకస్ పోటీల నిర్వహణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 28 ప్రభాతవార్త

కోర్టు రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో జోనల్ వారీగా నిర్వహించిన, నేరతన్, అబాకస్ పోటీలను శ్రీ చైతన్య పాఠశాలల ఏజిఎం సుబ్బారెడ్డి అతిథులుగా విచ్చేసిన డా.వెంకటరమణ ఎస్‌వి యూనివర్సిటీ, ఆనంద్ దంపెళ్ల పివికెకెతో ప్రారంభించారు. ఈ పోటీలకు అనంతపురం జోనల్ లోని చైతన్య విద్యా సంస్థల ప్రిన్సిపాల్, ప్రైమరీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ఆధ్యంతం విద్యార్థుల ఉత్సాహంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తబస్సుం, శాంత పర్వీన్ నేత్రావతి, శ్రీదేవి ఫిలిప్ బాబు ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, ప్రీ ప్రైమరీ జోనల్ ఇన్‌చార్జ్ సబిత, ఆర్ట్ టీచర్లు మధు, అఫ్రీన్, అశ్విని, ప్రైమరీ ఇన్‌చార్జ్ నీరజ, భారతి, చంద్రకళ దేవాకృప, రమాదేవి, మాధవి సరిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

# ఘనంగా ఉపకులపతి జన్మదిన వేడుకలు

ఎస్కేయూ, మార్చి 28 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి 66వ జన్మదిన వేడుకలు సందర్భంగా వైఎస్ఆర్ విద్యార్థి నాయకులు ఉపకులపతితో కేక్ కటింగ్ చేయిం చడం జరిగింది. ఇందులో వైఎస్ఆర్ విద్యార్థి నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవి లింగారెడ్డి, జిల్లా అధ్యక్షులు తిప్పలూరి సుధీర్‌రెడ్డి, విద్యార్థి నాయకులు పి.హేమంత్ కుమార్, సునీల్, తేజేశ్వర్‌రెడ్డి, శివ, బాబా, మోహిత్, నితిన్‌రెడ్డి, నెహమ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఉపకులపతి రామకృష్ణారెడ్డి

# ఎస్పీని కలిసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్‌చార్జ్ ఎస్పీ

అనంతపురం క్రైం, మార్చి 28 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ డా.పక్కీరప్ప కాగినెల్లి ని కర్నూలు, అనంతపురం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఇన్‌చార్జ్ ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వ ర్‌రెడ్డి మంగళ వారం జిల్లా పోలీసు కార్యాలయంలో కలిశారు. ఇటీవలే ఈయనకు కన్ఫర్మ్ కావడంతో తనను కలిసిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డికి జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు.



ఎస్పీకి పూల కుండీని అందజేస్తున్న దృశ్యం

# మెరుగైన వైద్యం కోసం 10 వేల రూపాయలు ఆర్థిక సాయం - ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, మార్చి 28 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం బూదేడు గ్రామంలో గ్రామం నివాసం ఉంటున్న రవీంద్రకి ఆరోగ్యం బాగా లేనందున విషయం తెలుసు కుని మెరుగైన వైద్యం కోసం 10వేలు ఆర్థిక సహాయం చేసిన శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ.. నిరుపేద కుటుం బాలకు ఆర్థిక సాయం అందించడం ఎంతో సంతోషకరంగా ఉందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాండు సంగప్ప శ్రీనివాసులు, వెంక టేషులు, వీరా గ్రామ నాయకులు పాల్గొన్నారు.



10వేలు ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

# కౌలు రైతుల సదస్సులో పాల్గొన్న జిల్లా రైతు సంఘం నేతలు

శింగనమల, మార్చి 28 ప్రభాతవార్త

విజయవాడలో జరిగిన కౌలు రైతుల సదస్సులో జిల్లా రైతు సంఘం నేతలు పాల్గొన్నారు. ఈ కౌలు రైతు సదస్సుకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, ఏఐకెఎస్ జాతీయ అధ్యక్షులు రావుల వెంకయ్య, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు రామచంద్రయ్య, కెవివి ప్రసాద్, కౌలు రైతు సంఘం నూతన అధ్యక్షులు కాటమయ్య, జములయ్యా, అనంతపురంజిల్లా రైతు సంఘం నుంచి జిల్లాప్రధాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్, నూతన రాష్ట్ర ఆఫీస్ బేరర్ సనప రామకృష్ణ, జిల్లా రైతు సంఘం నాయకులు మధు యాదవ్, శివారెడ్డి, వేముల గోపాల్, జోసెఫ్, చిన్ని కృష్ణ, సుభాష్, పెద్దన్న రాముడు తదితరులు పాల్గొన్నారు.



కౌలు రైతు సదస్సులో జిల్లా రైతు సంఘం నేతలు

# వాతావరణ మార్పుతో పోరాటానికి కియా ఇండియా

## - ఎన్జీఓల సహాయంతో చేరికలను వ్యాప్తి చేస్తాం

అనంతపురం కల్చరల్, మార్చి 28 ప్రభాతవార్త

వాతావరణం మార్పుతో పోరాటానికి రెండు జాతీయ కమ్యూనిటీ చొరవలను కియా ఇండియా, ఉపహార్ డిఆర్ఓ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌తోపాటు 14 రాష్ట్రాలలో పనిచేసేందుకు సంకల్పించింది. ఈ చొరవ గురించి టే-జిన్ పార్క్, ఎండి, సీఈఓ, కియా ఇండియా మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన వ్యాపారంగా ఉండడం అనేది భారతదేశంలో దీర్ఘకాలం, సుస్థిరమైన వ్యాపారాన్ని రూపొందించడానికి ముందుగా అవసరమైన విషయం. 2021లో మా బ్రాండ్ పునఃప్రారంభించిన నాటినుంచి ప్రేరేపించబడే ఉద్యమం అనేది మా కీలకమైన సిద్దాంతం అన్నారు. దానిలో సుస్థిరత చాలా ప్రధానమైన అంశం. ఈ రెండు కమ్యూనిటీ చొరవలతో, వాతావరణానికి అనుకూలంగా తోడ్పడటానికి బహుళ సమాజాలను ప్రేరేపించడానికి మేము పరిశీలిస్తున్నామని, మా భాగస్వాములు, ఎన్జీఓల సహాయంతో రాబోయే సంవత్సరాలలో దీని ప్రభావం, చేరికలను వ్యాప్తి చేయాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

# టిడిపి నేత నారా లోకేష్‌కు భారీ సన్మానం

## - లోకేష్‌ను కలిసిన టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ

అనంతపురం అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త

టిడిపి నేత ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గత 54 రోజుల నుంచి పాద యాత్ర చేస్తున్నా విషయం అంద రికీ తెలిసిందే. అందులో భాగం గా అనంతపురం జిల్లాకు చెందిన టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ నా రా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కల వడం జరిగింది. సత్యసాయి జిల్లా సో మందేపల్లి మండలంలోకి నారా లోకేష్ అడుగు పెట్టగానే ఆయనకు యాపిల్ పండ్లతో తయారు చేసిన గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ సరిపూటి రమణతో అనం తపురం నియోజకవర్గ సమస్యలపై మాట్లాడడం జరిగిందని సరిపూటి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



యాపిల్ పండ్లతో తయారు చేసి న గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

# సందర్భం సమాలోచనలు నేడు అనంతలో పునఃప్రారంభం

అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో

సందర్భం పేరుతో పౌర సమాజపు సమాలోచనలు మళ్లీ ప్రారంభమవుతున్నాయి. బుధవారం సాయంకాలం జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం అనే అంశంపై చర్చతో ఈ సమాలోచనలు ప్రారంభమవుతాయి అని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి నుంచి మళ్లీ ప్రతి నెలా చివరి బుధవారం ఈ సమావేశాలు క్రమం తప్పకుండా జరుగుతాయి అని చెప్పారు. అనంతపురంలోని మేధావులు, సామాజిక కార్యకర్తలు, రచయితలు, కళాకారులు, విద్యార్థులు, సంఘాల ప్రతినిధులు పాల్గొనాలని ఆహ్వానిస్తున్నాము. కోవిడ్‌కు ముందు ఈ సమాలోచనలను ఆదరించినట్టుగానే, ఇప్పుడు కూడా భాగస్వామ్యం తీసుకోవాలని అందరినీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

In the Court of the Prl. Senior Civil Judge, ANANTAPURAMU

I.A.No: 514/2022
I.A.No: 515/2022
I.A.No: 516/2022
in O.S.No: 95/2021

Between :
Bellari Venkatamma & 16 others.
... Petitioners/Plaintiffs
Vs
Bellari Anjaneyulu & 13 others
.. Respondents/Defendants

Notice to Respondent No.13

To, Molakala Suvarna, W/o Late M.Ramesh Babu, D.No.5-193, 5th Road, Ananthapuramu.

పై దావాలో 13వ ప్రతివాది హాజరు నిమిత్తము 03/04/2023వ తేదీన ఉన్నది. కావున ఆరోజు మీరు గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై ఆక్షేపణలున్నచో తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానము చేయబడును.

(కోర్టు ఉత్తర్వు మేరకు)

అల్లు నారాయణప్ప, అడ్వకేట్
అనంతపురము. సెల్ : 9908616177

# జగన్ వద్ద రెండు బటన్‌లు

## - బిసిల పరిరక్షణకు ప్రత్యేక చట్టం - యాదవుల మాటా మంతిలో నారా లోకేష్

సోమందేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త

యువగళం పాదయాత్రలో భాగంగా సోమందేపల్లి మండల కేంద్రానికి మంగళవారం సాయంత్రం నారా లోకేష్ అరంగేట్రం చేశారు. ఈ సందర్భ ంగా వెలగమాకులపల్లి క్రాస్ వద్ద ఆయనకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కియా అనుబంధ పరిశ్రమల వద్ద ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన ముందుకు వెళ్లారు. గుడిపల్లి ఆర్చ్ వద్ద స్థానికులతో మాటా మంతి కలుపుతూ త్వరలోనే రామన్న రాజ్యం వస్తుందని ప్రజల కష్ట సుఖాలు తీరుస్తామని హామీ ఇస్తూ ముందుకు సాగారు. అనంతరం నల్లగొండ్రా యుని పల్లి వద్ద యాదవులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ.. బిసిల అభ్యున్నతికి కట్టుబడిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. జగన్‌రెడ్డి దగ్గర రెండు బటన్‌లు ఉన్నాయని, ఒక బటన్ ద్వారా ప్రజలకు 10 రూపాయలు వేసి, బల్లకింద ఉన్న రెండో బటన్‌తో 100 రూపాయలను లాగేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ నాలుగు సంవత్స రాల్లో ఏపికి ఏం చేశావ్.. ఏం తెచ్చావ్.. ఏం సాధించావో ఆచరణలో చూపాలన్నా రు. బూతులుమాట్లాడ టానికే మీ పార్టీ నాయకులను గొప్పోల్లుగా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. పెనుకొ ండలో ఓ మాజీ మంత్రి గతంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి అంట ఏం అభివృద్ధి చేశావని నేను ప్రశ్నిస్తే ఆయన రెండు బూతులు తిడతాడు. రోడ్లు వేశావా అని అడిగితే మరో రెండు బూతులు తిడతాడు.. ఈ నాలుగేళ్ల లో ఏంచేశావయ్యా.. అని అడిగి తే మరో నాలుగు బూ తులు తిడతాడు. గతంలో యాదవులకు టిడిపి పార్టీ అన్ని విధాలా సహకరి ంచిందని చట్టసభల్లో అవకాశాలు కల్పించారని, భవిష్యత్తులో యాదవులకు ప్రత్యేక పీట వేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యాదవులు మాజీ ఎమ్మెల్సీ మడకశిర తిప్పేస్వామి ఆధ్వర్యంలో వందలాది మంది మెమోరాండంను అందించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 20వేల నుంచి 40-45 వేల వరకు యాదవులు ఉన్నారని, ప్రతి జిల్లాలో ఒక ఎంపి, రెండు ఎమ్మెల్యే స్థానాలు యాదవులకు కేటాయిం చాలని కోరారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోందని తప్పకుండా మీ వినతులను పరిశీలిస్తామని అదే రీతిలో యాదవులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర స్థాయి నాయకులు జిట్టా రామ్మోహన్, వెంకటేషులు, నాగేశ్వర్‌రావు, మహేష్ యాదవ్, ప్రభాకర్‌యాదవ్, శ్రీరాములుతోపాటు వందలాది మంది యాదవులు ఉన్నారు.



అభివాదం చేస్తున్న నారా లోకేష్



గొర్రెపిల్లను భుజానికి ఎత్తుకున్న నారాలోకేష్ పార్థసారధి ప్రభృతులు

# యువగళం నారా లోకేష్ పాదయాత్రకు పోటెత్తిన జనప్రభంజనం

## - అడుగడుగునా నీరాజనాలు - దారి పొడవునా నారా లోకేష్‌కు వినతుల వెల్లువ

గోరంట్ల, మార్చి 28 ప్రభాతవార్త

యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. 53వ రోజు పాదయాత్ర గోరంట్ల పంచాయతీ గుమ్మయ్య గారిపల్లి వద్ద విడిది కేంద్రం నుండి మంగళవారం ప్రారంభించారు. మండలంలోని మల్లాపల్లి వద్ద యువనేతతో సెల్ఫీలు దిగేందుకు బారులు తీరారు. జనం అడుగడుగునా పాదయాత్రకు బ్రహ్మరథం పట్టి యువనేతపై పూలవర్షం కురిపించారు. దీంతో రోడ్లన్నీ పసుపుమయంగా మారా యి. యువనేత రాకకోసం వేల సంఖ్యలో జనం రోడ్ల వెంట బారులు తీరారు. మాజీ ఎమ్మె ల్యే బికె పార్థ సారధి, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, సవితమ్మల ఆధ్వర్యంలో నారా లోకేష్‌కు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. బాణసంచా మోతలు, డప్పు చప్పుడు, యువతీయువకుల కేరింత లతో హోరెత్తింది. లోకేష్‌ను చూసేందుకు రోడ్లపై వున్న భవనాలను ఎక్కారు. అందరికి అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలుకరిస్తూ యువనేత ముందుకు సాగారు. నారా లోకేష్‌ను ఆపిల్ గజమాలతో సత్కరించారు. పాలసముద్రంలో బిసిలతో సమావేశం అనంతరం భోజన విరామం తరువాత పాదయాత్ర కొనసాగిస్తూ పాలసముద్రం క్రాస్‌లో లాయర్లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పాదయాత్ర కొనసాగిస్తూ మిషన్ తాండా ఎస్‌టి సామాజిక వర్గీయులు యువనేతకు కనీవినీ ఎరుగని రీతిలో స్వాగతం పలికారు. అనంతరం పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలో పాదయాత్ర ప్రారం భించారు.



వృద్ధులతో యోగక్షేమాలు తెలుసుకుంటున్న లోకేష్

# యాదవుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తాం

## - యాదవులతో ముఖాముఖిలో నారా లోకేష్

పామిడి, మార్చి 28 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధికారాన్ని చేపట్టగానే యాదవుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తామని ఆపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలియజేసినట్లు అఖిల భారత యాదవసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టకిందపల్లి రామాంజనేయులు, రవి, శేఖర్, రవికుమార్ పేర్కొన్నారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో యువగళం పాదయాత్రలో బాగంగా జిల్లాలోని సోమందేపల్లి మండలం నల్లగంగ్రాయి పల్లిలో మంగళవారం నారా లోకేష్ యాదవులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకో వాల్సిన అవసరం ఎంతైనావుందని తెలియజేయటం జరిగిందన్నారు. యాదవ కులస్థులను పార్లమెంట్‌కు పంపిస్తామని హామి ఇచ్చారని ఇదేక్రమంలో రాబోవు ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం తెలియజేస్తూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన వెంటనే సబ్సీడి రుణాలు, గొర్రెల పెంపకానికి ప్యాకేజీ ద్వార ఇన్సూరెన్స్‌ను కల్పిస్తామని, ప్రతిగ్రామంలో గొర్రెల పెంపకానికి 5 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ జి.ఒను తీసుకొచ్చి యాదవుల అభ్యున్నతికి పాటు పడు తామని నారా లోకేష్ భరోసా కల్పించారని కట్టకిందపల్లి రామాంజనేయులు వెల్లడించారు.



యాదవులతో ముఖాముఖిలో కట్టకిందపల్లి రామాంజనేయులు

# ఆడ పడుచులకు వైఎస్ఆర్ సిపి అండ

## - 3 విడత ఆసరాచెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, మార్చి 28 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సోమవారం 3వ విడత వైఎస్ఆర్ ఆసారా చెక్కులను ఉరవకొండ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి డ్వాక్రా మహిళా సంఘాలకు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడు తూ.. మండలానికి 5.38 కోట్లు మంజూరు అయినట్లు వారు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో మహిళా సంఘాలకు ఈ స్థాయిలో నిధులు ఇచ్చి మహిళలను ఆదుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రతిపక్షాలు చెబుతున్న కల్లిబొల్లి మాటలను నమ్మవద్దని, వైఎస్ఆర్‌సిపి మహిళా సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా అమ్మఒడి, చేయూత, ఆసరా, విదేశీ విద్య, మరెన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, ఎంతో మంది నిరుపేదలకు ఆసరా డబ్బులు అత్యవసరంకు పనికి వస్తాయని, ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి ఆపకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నా రన్నారు. 2019 ఎన్నికల నాటికి పొదుపు సంఘాల మహిళల పేరట ఉన్న రుణాల మొత్తం నాలుగు దశల్లో మొత్తం అందిస్తానని ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాల మహిళలు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ యాదవేంద్ర, ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి మమతా త్రిలోక్‌నాథ్‌రెడ్డి, తహశీల్దారు ఈశ్వరయ్యశెట్టి, బిసి జిల్లా విభాగం జిల్లా అధ్యక్షులు సిపి వీరన్న, సర్పంచులు రామిరెడ్డి, మారతమ్మ, షాలినిరె డ్డి, మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు ముంతాజ్, వెంకటన్న, సరస్వతి, లక్ష్మి దేవి, భవాని, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజినేయులు, ఎంపిటి సిలు శకుంతల భాయి, ఈశ్వరప్ప, ప్రసాద్, వైఎస్ఆర్‌సిపి నాయకులు మండ లకన్వీనర్ శ్రీనివా సులు, స్టోర్ డీలర్ల సంఘం అధ్యక్షులు కరుణాకర్, నాగిరెడ్డి, నరగన్న, హనుమంతురాయుడు, ఏపిఎం రామ్మోహన్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలకు చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

# కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించండి

## - ఈడిగ సంఘం అధ్యక్షులు నారాలోకేష్‌కు వినతి

రొద్దం, మార్చి 28 ప్రభాతవార్త

కల్లుగీత కార్మికులు అనేక సమస్యలు ఉన్నాయని.. వైసీపీ ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసి ఇబ్బందులకు గురి చేస్తోందని.. 2024 టిడిపి అధికారంలోకి రాగానే కల్లుగీ త కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈడిగ సంఘం అధ్ యక్షులు అమ ర్‌నాథ్‌గౌడ్, మాజీ జెడ్పి టిసి చిన్నప్పయ్యలు యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న నారాలోకేష్‌బాబును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈడిగ సంఘం అధ్యక్షులు అమర్‌నాథ్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి చిన్నప్ప య్యలు నారాలోకేష్‌తో ముఖాముఖి చర్చించి మాట్లాడారు. 45 సంవత్సరాల దాటిన కల్లుగీత కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు ఈత చెట్ల నుంచి కింద పడి మరణించిన కుటుంబ సభ్యులకు ఎక్స్ గ్రేషియో రూ. 20 లక్షలు ఇవ్వాలని కల్లు గీత కార్మికులకు సొసైటిలు ఏర్పా టుచేసి ఐదు ఎకరాలు భూమి పంపిణీ చేయాలని.కల్లుగీత కార్మికులు విదేశా ల్లో చదువుకునేందుకు జీవోను అమలు చేయించాలని తదతర డిమాం డ్లను పరిష్కరించి న్యాయం చేయాలని నారా లోకేష్‌బాబుకు విన్నవించారు. స్పంది ంచిన టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కరానికి కోసం బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈడిగ సంఘం అధ్య క్షులు అమర్‌నాథ్‌గౌడ్, మాజీ జెడ్పిటిసి ఈ. చిన్నప్పయ్య, గిరిధర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కార్యదర్శి పవన్ నియోజకవర్గ కమిటి అధ్యక్షురాలు అనసూయ, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఈసీ హరీష్ గోపి, కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నారాలోకేష్‌కు వినతి అందిస్తున్న కల్లుగీత ఈడిగ సంఘం అధ్యక్షులు

# మహిళా పక్షపాతి సిఎం జగన్

## - ఇచ్చిచన హామీలను 99 శాతం - ఎమ్మెల్యే తిప్పేస్వామి

అగళి, మార్చి 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని డాక్టర్ ఎమ్మెల్యే తిప్పేస్వామి అన్నారు. ఆసరా మూడో విడత డబ్బును మహిళల ఖాతాల్లోకి జమా చేయు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ.. ఎన్నికల సందర్భంగా పాదయాత్ర చేసే సమయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు ఇప్పటికే 99 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. ఆసరా అనగా జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు రుణమాఫీ చేసి ఆసరా అందించారన్నారు. 11-04-2019 సంవత్సరం వరకు సంఘాల్లో మహిళలు తీసుకున్న రుణాలు ఎన్ని లక్షలు ఉన్నా నాలుగు విడతల్లో మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పిన విధంగానే మాఫీ చేస్తున్నారని తెలిపారు. ఇది మూడవ విడత ఆసరాలో భాగంగా రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. 3.74 కోట్ల రూపాయలు మహిళల ఖాతాల్లోకి రేపు జమా అవుతుందని ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఎమ్మెల్యే తిప్పేస్వామి తెలిపారు. 5,595 మంది మహిళలకు ఆసరా వర్తిస్తుందన్నారు. రాష్ట్రం మత్తం 25,600 కోట్ల రూపాయలను ఆసరా కింద విడతల వారీగా రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. సభలో కొంత వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సంఘంలో తీసుకున్న అప్పుల ద్వారా మహిళలు చేతి వృత్తులు అప్పడాల తయారీ, ఊరగాయలు, అగర్‌బత్తీలు, పూలవ్యాపారం, పాల వ్యాపారం లాంటివి చేసి స్వయం సంవృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. సమాజంలో మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధించాలన్న ఉద్దేశ్యంతో బ్యాంకుల్లో చేసిన రుణాలను మాఫీ చేయడానికి జగన్ సిద్ధమై 3వ విడత రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. 626 మహిళా సంఘాలకు ఇది వర్తిస్తుం దన్నారు. ఇళ్ల పట్టాలు, ఇళ్లు, అమ్మఒడి, చేయూత, ఆసరా, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన లాంటి వాటి ద్వారా లబ్ధిదారులకు ప్రత్యక్షంగా వారి ఖాతాల్లోకి డబ్బులు జమా చేస్తున్నామని తెలిపారు. రాబో వు రోజుల్లో కూడా నన్ను ఎమ్మెల్యేగా, జగన్‌ను ముఖ్యమంత్రిగా మరో సారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మహేంద్ర, ఎంపిపి రేణుకా కామరాజు, ఉపాధ్యక్షులు గా యత్రి హేమంత్, ఎంపిడిఓ నరేంద్రకుమార్, వక్కలిగ సం ఘం చైర్మన్ నళిని, కురుబ కార్పోరేషన్ మెంబర్ బిదురమ్మ చంద్రప్ప, మండల సచివాల యాల కన్వీనర్ శివన్న, ఆరాధ్య, సర్పంచులు లక్ష్మమ్మ, హనుమం తరాయ ప్ప, నటరాజు, రంగయ్య, వెంకట స్వామి, శివన్న, కృష్ణ, ఎంపిటిసిలు సురేష్, కోఆప్షన్ మెంబర్ నసీర్, సతీష్, బసవరాజు, కోఆప్షన్ మెంబర్, ఏట శ్రీనివాసరావు, ఏసి ప్రసాద్, ఏపిఎం సురేష్, టిఎలు నరసింహమూర్తి, అంజయ్య, మహిళా సంఘాల అధ్యక్షులు కార్యదర్శిలు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

# మీ భవిష్యత్తు నా బాధ్యత

## - ప్రజలతో మమేకం అవ్వండి.. టిడిపి గెలుపుకు సైనికుల్లా పోరాడండి

## - కార్యకర్తలకు జే.సి.ప్రభాకర్‌రెడ్డి దిశానిర్దేశం

పామిడి, మార్చి 28 ప్రభాతవార్త

మీ భవిష్యత్తు నా బాధ్యత అని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సి ఫల్ చైర్మెన్ జే.సి.ప్రభాకర్‌రెడ్డి టిడిపి కార్యకర్తలకు భరోసా కల్పించారు. కార్యక స్థలతో మనం కార్యక్రమాన్ని నిర్వహించిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సి ఫల్ చైర్మెన్ జే.సి.ప్రభాకర్‌రెడ్డిని మంగళవారం నియోజకవర్గ తెలుగుయువత అధికార ప్రతినిధి నారాయణరెడ్డి, టీపీడబ్ల్యూ సభ్యులు కృష్ణగోపాల్‌రెడ్డి, సోము, తిరుపాల్‌రెడ్డి, బాలచందర్‌లు కలిశారు. తాడిపత్రి నియోజవర్గంలో సాగునున్న టిపిడి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ యువగళం పాదయాత్రను జయప్రదం చేయటానికి కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయాలని తెలియజేస్తూనే రాబోవు ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలపై దిశాని ర్దేశం చేశారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆర్భాటమే తప్ప అభి వృద్ధి శూన్యంగా మారిందని ధ్వజమెత్తారు. వైసీపీ జిమ్మిక్కులు ఇక సాగవని ప్రజలు చంద్ర బాబు నాయుడు పక్షాన ఉన్నారని భవిష్యత్తు టిడిపిదే నని తెలిపారు. కార్యకర్తలంతా ప్రజ లతో మమేకమై తెలుగు దేశం పార్టీ గెలుపుకు సైనికుల్లా పోరాడాలని జే.సి. ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.



జే.సి.ప్రభాకర్‌రెడ్డితో తెలుగుయువత, టీపీడబ్ల్యూ సభ్యులు.

# రీసర్వే పనులను త్వరితగతిన చేపట్టండి

శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి:

ఆయా గ్రామాల్లో రీసర్వే పనులను త్వరితగతిన పూర్తీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.ఎస్.చేతన్ సర్వే అధికారులను ఆదేశిం చారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నందు స్పందన వీడియో కాన్ఫిరెన్స్ హాలులో జిల్లాలో జరుగుతున్న రీ సర్వే పనులపై పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, సర్వేశాఖ ఎడి రామకృష్ణలతో కలసి జిల్లాలోని తహశీల్దార్లు, డివిజన్ స్థాయి అధికారులు, విలేజ్ సర్వేయర్లు, విఆర్‌ఓలు, రీ సర్వే డిటిలు, సర్వే ఇన్‌స్పెక్టర్లు, తదితరులతో రీ సర్వే పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, గడువులోపు రీ సర్వే ప్రక్రియ పూర్తయ్యేలా సంబందిత అధికారులు ప్రణాళిక బద్ధంగా పని చేయాలని, ముఖ్యంగా మడకశిర, మిందూపురం, పెనుకొండ, సోమందేపల్లి, పరిగి, మండలాలకు సంబందించిన రికార్డులు మరోసారి సరిచూసుకోవాలని సూచించారు. సర్వేలో డిఎల్ఆర్‌నమోదు, ఇందులో ఎదురయ్యే సమస్యలపై జాయింట్ కలెక్టర్ నివృత్తిచేశారు. ఒకే సర్వే నెంబర్‌పై ఇద్దరు పేర్లు ఉన్నప్పుడు తీసుకోవాల్సిన చర్యలు, భూమి హక్కుకలిగి ఉండి పాస్‌పుస్తకం లేకపోతే చేపట్టవలసిన చర్యలు తదితర అంశాలపై తగు సూచనలు చేశారు. ఏదైనా కొలతలు వ్యత్యాసాలు ఉన్నప్పుడే సంబంధిత భూ యజమానులకు వివాద రహిత భూ హక్కు యాజ మాన్య పత్రాలు అందజేయడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మొ దట ప్రభుత్వ నిబంధనలపై అవగాహన కలిగి ఉండి నాణ్య తాప్రమాణాల తనిఖీతో రీ స ర్వే ప్రక్రియ ప్రారంభిం చాల ని, ప్రతి గ్రామానికి సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలని, వెబ్‌ల్యాండ్, డాక్యుమెంటేషన్, తదితర అంశాలపై దృష్టిని సారించాలన్నారు. ఈ సర్వేలో అంకితభావం, చిత్తశుద్ధి, సమన్వ య ం ఎంతో అవసరమన్నారు. ఆయా తహశీల్దార్లు ఈ సర్వే పనులన్ని సకా లంలో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రౌండ్ టు థింగ్, ఫైనల్ ఆర్వోఆర్, డ్రోన్ ఫ్లయింగ్, హద్దులను నాటే ప్రక్రియలను వేగ వతం చేయాలని సర్వే అధికారు లను ఆదేశించారు. ఈ విషయంలో ఎలా ంటి అపోహలు, సమస్యలు న్నయెడల వాటిని గుర్తించి సత్వరమే వాటి పరిస్కారానికి చర్యలు తీసుకుం టామని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.





అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ చేతన్

# పండుగలా వైఎస్సార్ ఆసరా - ఉత్సవాలను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే

గాండ్లపెంట, మార్చి 28, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ నందు వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమం మంగళవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ రంజాన్, శ్రీరామనవమికి ముందే రాష్ట్రమంతా వైఎస్సార్ ఆసరా ఉత్సవాలు పండుగ వాతావరణంలో ఏప్రిల్ 5వ తేది వరకు కొనసాగుతాయని, ఈ పథకం ద్వారా లబ్దిపొందిన ప్రతి మహిళా వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగతి సాధించాలని తెలిపారు. అక్క చెల్లెల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ ఆసరా మూడో విడత విడుదల చేసి అక్క చెల్లెమ్మల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. అలాగే మండలంలో 339 సంఘాలలో ఉన్న 3572 మహిళా సభ్యులకు రూ. 199966121 రూపాయలు మెగా చెక్కును ఎమ్మెల్యే మహిళలకు అందజేశారు. వివిధ కారణాల వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి జగనన్న ప్రతి ఏడాది కూడా చెప్పిన సమయానికి చెప్పినట్లు ఖాతాలలో క్రమం తప్పకుండా జమ చేస్తున్నామన్నారు. జగనన్నకు మహిళలు ఎందులోను వెనక పడకూడదని, వారు ఆర్థికంగా సామాజికంగా ఉన్నత స్థాయిలో ఉండా లన్నదే ముఖ్య ఉద్దేశ్యం ఉన్నారు. అనంతరం మహిళలు జగన్‌మో హన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి జగన్ మోహన్, మండల కన్వీనర్ చంద్రశేఖ ర్‌రెడ్డి, జేపిసి మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు అమరా వతి, ఎంపిటిసి కమర్జహన్, సర ్పంచ్ రహం తుల్లా, జెడ్పి కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలి, బిసి కార్పోరేషన్ డైరెక్టర్ జక్కల నరసింహగౌడ్, ఆర్‌బికే చైర్మెన్ శంకర్‌నాయుడు, సికిందర్, హరిప్రసాద్‌రెడ్డి మరియు గృహసారథులు, వాలంటీర్‌లు, సచివాలయ సిబ్బంది మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



మహిళలకు వైఎస్సార్ ఆసరా చెక్కును పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

# నేడు వైఎస్ఆర్ ఆసరా

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, మార్చి 28 ప్రభాతవార్త

నేడు వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత వారోత్సవాల కార్యక్రమం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మూడవ విడత వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్, ఎంపిపి, జడ్పి టిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# డిజిపిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, మార్చి 28 ప్రభాతవార్త

విజయవాడలోని మంగళగిరి డిజిపి కార్యాలయంలో రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.



డిజిపితో ఆలూరు సాంబశివారెడ్డి

# భవిష్యత్తు మనదే..భరోసాగా ఉండండి

## - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, మార్చి 28 ప్రభాతవార్త

భవిష్యత్తు మనదే భరోసాగా వుండాలని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభా కర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జె.సి నివాసంలో పెద్దవడు గూరు మండల టిడిపి కార్యకర్తలతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించి అనంతరం విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ఏ కార్యకర్తను మర్చిపోనని మీ కళ్లల్లో ఆనందం చూస్తానని కార్యకర్తల్లో ఉత్సా హం ఇచ్చారు. భవిష్యత్తుపై అధైర్యపడవద్దని టిడిపి గెలుపు మీ అందరి గెలుపు అని కష్టపడి పనిచేస్తేనే విజయావకాశాలు వుంటాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో తాడిపత్రి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు నిద్రాహారాలు మాని టిడిపి విజ యానికి కృషి చేశారని ఆయన ప్రశంసించారు. ఏమాత్రం అజాగ్రత్తగా వుండ రాదని ప్రజల్లో మమేకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగు దేశంపార్టీపై ప్రజల్లో నమ్మకం కలిగించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనన్నారు. వ్యవస్థలకు భయపడాల్సిన అవసరం లేదని ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటున్నారని కార్యకర్తలను ఆయన అభినందించారు.



మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి



హాజరైన కార్యకర్తలు

# జగనన్నకు తోడుగా నిలిచి ప్రభుత్వంను ఆశీర్వదించాలి

## మహిళలలకు అన్ని రంగాల్లో రాణింపుకు వైకాపా పెద్ద పీట

## - ఎంఎల్ఏ వై.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవానిలు

గుంతకల్లు, మార్చి 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోరుతూ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైకాపా ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వసిస్తున్నారని, జగనన్న అందిస్తున్న నవరత్నాలు పథకాలలో భాగంగా మహిళల అభ్యున్నతికి " వైఎస్ఆర్ ఆసరా " పథకం ద్వారా లబ్దిదారులుగా ఒక్క గుంతకల్లు పురపాలక సంఘం పరిధిలోనే దాదాపు రూ.9కోట్ల 37లక్షల మేర ఆసరా పొందుతుండటం ఎంతో సంతోషదాయకమని ఎం ఎల్ఏ వై.వెంకట్రామిరెడ్డి, మున్సి పల్ చైర్‌పర్సన్ ఎన్.భవానిలు ఉద్ఘాటిం చారు. మంగళవారం స్థానిక ఎస్‌జెపి ఉన్నత పాఠశాల ఆవరణ ంలోని మైదానంలో " వైఎస్ఆర్ ఆసరా " మూడవ విడత కార్యక్రమంను మున్సి పల్ కమీషనర్ బండి శేషన్న పర్యవేక్షణలో నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరయా ్యరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ ంలో ముఖ్యమంత్రి జగన్ ప్రధానంగా మహిళల అభ్యున్నతికై వారి సంక్షేమా ల ఆదరణలో అన్ని రంగాల్లో రాణించాలన్న కాంక్షతో పెద్ద పీట వేస్తూండటం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే తీరున జగనన్నకు తోడుగా నిలిచి వైకాపా ప్రభుత్వంను ఆశీర్వదిం చాలని పిలుపునిచ్చారు. ఈక్రమంలో వారు ముఖ్య మంత్రి చిత్రపటంకు పాలాభిషేకం చేస్తూ తమ అభిమానంను చాటుకు న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వా ర్డుల వైకాపా కౌన్సి లర్లు, కో ఆప్షన్ సభ్యులు, పలు వార్డు ఇన్‌చార్జ్ సభ్యులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, మహిళా సమైఖ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





" వైఎస్ఆర్ ఆసరా " మూడవ విడత కార్యక్రమం దృశ్యం.

# రెండవ నోటిఫికేషన్ సచివాలయ ఉద్యోగులకు డిక్లరేషన్ ప్రక్రియను వేగవంతం చేయండి

## -మున్సిపల్ ఆర్డీకి ఎపివిడబ్ల్యుఎస్‌జిఈఏ నాయకులు వినతి

అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త

.ప్రభుత్వం రెండవ నోటిఫికేషన్ 2020-21లో నియామకమైన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లరేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఎపివిడబ్ల్యుఎస్‌జిఈఏ) రాష్ట్ర కార్యదర్శి వి.లక్ష్మినారాయణ, జిల్లా అధ్యక్షులు యు.మల్లికార్జున, ఉపాధ్యక్షుడు శివశంకరయ్య, సంయుక్త కార్యదర్శి మహేష్‌నాయక్ తదితరులు మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ పి.వి.వి.ఎస్. మూర్తికి వినతి చేశారు. ఈ సందర్భంగా ఆర్డీ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఇతర అంశాలను పరిగణంలోకి తీసుకుని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ వినతి చేసిన వారిలో యూనియన్ నగర అధ్యక్షుడు కె.హనుమంతు, ఉపాధ్యయుడు వెంకటరామిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చిరంజీవి, సంయుక్త కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సహాయ కార్యదర్శిలు బయన్న, ములకేష్ తదితరుల వున్నారు.